

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ
గోదావరి జిల్లా

ఆదివారం,18 మే 2025

8 పేజీలు


## పాక్ ఉగ్రశిబిరాలపై భారత చర్యలకు

# ప్రపంచమంతా మద్దతు






- ప్రధాని మోడీ నాయకత్వంలో ఆపరేషన్ సింధూర్ ఘన విజయం
- కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ
- భీమవరంలో భారీగా తిరంగా బైక్ ర్యాలీ

**భీమవరం,మేజర్‌న్యూస్:** పాకిస్తాన్ మద్దతుతో పహల్గాం వద్ద జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతమైందని, ఇది భారతదేశ ప్రతిష్టను మరింత పెంచిందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకుని శనివారం భీమవరంలో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో తిరంగా బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. వీసాకోడేరు వంతెన వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రకాశం చౌక్,అంబేద్కర్ సెంటర్ మీదుగా జువ్వలపాలెం రోడ్డులోని అల్లూరి సీతారామరాజు స్మృతివనం వద్ద ముగిసింది. ర్యాలీలో టిడిపి,జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తల తోపాటు పెద్ద సంఖ్యలో యువత, ప్రజలు దేశభక్తితో జాతీయ జెండాలు పట్టుకుని పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ పహల్గాం ఘటనలో ప్రాణాలుకోల్పోయినవారి కుటుంబాలకు ప్రధాని మోడీ సారథ్యంలోని భారత ప్రభుత్వం పూర్తి భరోసా కల్పించిందని అన్నారు. ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన కావలి వాసి మధుసూదన్ రావు కుటుంబాన్ని తాను పరామర్శించిన సమయంలో ఆయన భార్య మీనాక్షి ప్రసన్న ఆపరేషన్ సింధూర్ పైన చెప్పిన మాటలు తన హృదయాన్ని కదిలించాయి అన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదులు మా నుదుటి సింధూరాన్ని చెరిపినా, మేము ఆపరేషన్ సింధూర్ పట్లగర్వంగా ఉన్నాం అని ఆమె చెప్పారన్నారు.

- తరువాయి 2లో..

## కాలువల అత్యవసర పనులకు

# రూ.344 కోట్లు మంజూరు





- సిఎం చంద్రబాబు సారధ్యంలోనే రైతులకు మేలు
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి రామానాయుడు

**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో పంట కాలువలు, మురుగు డ్రైన్ల నిర్వహణ, మరమ్మతు పనులకు రూ.344 కోట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు మంజూరు చేశారని రామానాయుడు అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలోను, నేడు కూటమి ప్రభుత్వంలోనూ రైతులకు పక్షపాతిగా చంద్రబాబు పని చేస్తున్నారన్నారు.

- తరువాయి 2లో..

## తణుకు ప్రభుత్వ ఆసుపత్రి

# అభివృద్ధికి కృషి

- జిల్లా కలెక్టర్ నాగరాణి,ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ





**తణుకు,మేజర్‌న్యూస్ :** తణుకు జిల్లా ఆస్పత్రిని అందరి సహకారంతో అన్ని విధాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. శనివారం తణుకు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి అభివృద్ధి సంఘం సమావేశం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సమావేశంలో తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. తొలుత ఆసుపత్రి సూపరింటెండెంట్ వి.అరుణ గత సమావేశంలో నమోదు చేసిన అంశాలపై తీసుకున్న చర్యలను కమిటీకి వివరించారు. అనంతరం కమిటీ ఆమోదం కొరకు ఉంచిన 26అంశాలపై క్షుణ్ణంగా చర్చించడం జరిగింది. కొన్ని పనులకుఆమోదంతెలుపగా, మరి కొన్ని అంశాలు సంబంధించి సబ్ కమిటీని ఏర్పాటు చేయాలనిసూచించడం జరిగింది. ప్రతి పనిని

- తరువాయి 2లో..

## పరిశుభ్రత ప్రతి ఒక్కరి జీవితంలో

# ప్రధాన భాగం కావాలి..

- వృద్దులు, చిన్నారులు, బహిరంగ పనిదారుల రక్షణ మన కర్తవ్యం
- గుణ్ణంపల్లిలో స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ చేయించిన కలెక్టర్ వెట్రిసెల్వి





**ద్వారతిరుమల,మేజర్‌న్యూస్ :** పరిశుభ్రత ప్రతీ ఒక్కరి జీవితంలో ప్రధానమైన భాగం కావాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్వచ్ఆంధ్ర –స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగాద్వారకాతిరుమల మండలం గుణ్ణంపల్లిలో శనివారం పలు కార్యక్రమా లలో కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా బీట్ ది హీట్ కార్యక్రమంలో భాగంలో గ్రామంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. అనంతరం పశువైద్యానికి సంబంధించి ఏర్పాటుచేసిన శిబిరాన్ని పరిశీలించి పశువులకు సంబందించిన మందులను పశు పోషకులు అందజేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద్ర కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని చెత్త నుండి సంపద సృష్టి కేంద్రాన్ని సందర్శించారు. క్లాప్ మిత్రాలు , గ్రీన్ అంబాసిడర్‌లను సన్మానించారు. ఈసందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా ప్రతీ

- తరువాయి 2లో..

# తణుకు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కృషి

మొదటిపేజీ తరువాయి

కమిటీ సభ్యులతో చర్చించి ఆమోదం పొందిన తర్వాతే చేపట్టాలని సూచించారు. హాస్పటల్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ సకాలంలో రెన్యువల్ చేయకపోవడంపై జిల్లా కలెక్టర్ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఆసుపత్రికి ప్రధాన వనరుగా ఉండాల్సిన బ్లడ్ బ్యాంకు రెన్యువల్ విషయంలో అలసత్వం వహించడం తీవ్ర చర్యగా పరిగణించాల్సి ఉంటుందని హెచ్చరించారు. రోగులకు అందించే భోజనాన్ని సప్లై చేసేందుకు డైట్‌కాంటాక్ట్‌మార్చి నెలాఖరు నాటితో ముగియడంతో సర్వీసును కొనసాగించడానికి ఇప్పటివరకు ఎందుకు ప్రతిపాదనలను సమర్పించలేదని నిలదీశారు. వెంటనే ప్రతిపాదనలను సిద్ధం చేసి జిల్లా జాయింట్ కలెక్టర్ ద్వారా ఆమోదం పొందాలని ఆదేశించారు. కంటి సర్జరీలు, ఆర్థోపెడిక్ సేవలు అందడం లేదని పలు ఫిర్యాదులు వస్తున్నాయని శాసనసభ్యులు సమావేశం దృష్టికి తీసుకురాగా దీనిపై క్షుణ్ణంగా చర్చించడం జరిగింది. హాస్పిటల్లో ప్రధానంగా కంటి వైద్యులు, ఆర్థోపెడిక్, ఫిజిషియన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని దీని కారణంగా సర్వీసులో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ తెలిపారు. ఆసుపత్రిలో ప్రధాన విభాగాల్లో వైద్యుల కొరతపై వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కి లేఖరాసి భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతినెల కంటి పరీక్షలు క్యాంపును నిర్వహించి అవసరమైన వారికి శస్త్రచికిత్సలు నిర్వహించి, కళ్ళజోళ్ళు అందజేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బిల్డింగ్ నిర్మాణం చేసి పైన ప్లాస్టింగ్ చేయకుండా వదిలేసినందుకు ఏపీ ఎంఐడిసి ఇంజనీర్లపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆకువీడు ఆసుపత్రి భవనం నందు కూడా ఇలానే చేశారని, తణుకు, ఆకువీడు ఆసుపత్రుల బిల్డింగులు పై భాగంలో ప్లాస్టింగ్ పనులను పూర్తిచేసి పదిహేను రోజుల్లో నివేదిక అందజేయాలని ఆదేశించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో డయాలసిస్ పేషంట్లకు బెడ్లను 10 నుండి 15 వరకు పెంచడం జరిగిందని, డాక్టర్ల నియామకాలకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కంటి విభాగాన్ని, తల్లి పిల్లల విభాగాన్ని, ఫిమేల్ వార్డులను పరిశీలించి ఆసుపత్రి సూపరింటెండెంట్ పలు ఆదేశాలు జారీ చేశారు.

సమావేశంలో తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ, తాడేపల్లిగూడెం ఆర్డిఓ కతీబ్ కౌసర్ భానో, డిసి హెచ్ ఎస్ డాక్టర్ పగడాల సూర్యనారాయణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి అరుణ, డిఎంహెచ్ఓ డాక్టర్ జి.గీతా బాయి, ఆర్ఎంఓ డాక్టర్ ఎల్ సాయి బాలాజీ, మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్, కమిటీ సభ్యులు కామరాజ్, డాక్టర్ ఆయేషా ఖాన్, కే. కిరణ్మై, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాలువల అత్యవసర పనులకు రూ.344 కోట్లు మంజూరు

మొదటిపేజీ తరువాయి

పాలకొల్లు మండలం రూరల్ గ్రామ పెద్దగరువు, పూలపల్లి, ఆగరు, పట్టణ పరిధిలోని 18,23 వార్డుల్లో 334 లక్షలతో జరగనున్న పలు అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి మంత్రి రామానాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట కాలువలు, మురుగు డ్రైన్ల అత్యవసర పనులను ఈ మే నెలాఖరు నాటికి పూర్తిచేసేలా ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు .రూ.10 లక్షలు లోపు పనులను సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో, 10 లక్షలు దాటితే ఏడు రోజుల్లోపు షార్ట్ టెండర్లు పిలవాలని ఆదేశించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, గతజూన్ నెలలో 90కోట్లతోను,సెప్టెంబర్‌లో అత్యవసర పనులుగా 326 కోట్లతో పనులు జరిగాయి అన్నారు .రైతులకు మేలు చేసే కాలువల మట్టి త్రవ్వకం , తూడు గుర్రపు డెక్క తొలగింపు పనులు చేపట్టామన్నారు.కాలువల వెంబడి గ్రావెల్ రహదారులు, కాంక్రీట్ గోడ నిర్మాణాలు వంటివి పెద్ద ఎత్తున చేపట్టినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, మాజీ ఏఎంసీ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, కోడి విజయభాస్కర్, పాములు రజని కుమార్, దొడ్డ శ్రీనివాస్,అంబటి శేషగిరి, కానూరు జానకి రామారావు, భూపతిచిన్న పెద్ది రాజు, భూపతి సువరణ రాజు వెగేసిన శ్రీహరిరాజు, గుబ్బల హరిప్రసాద్, పాలపర్తి చాంద్ రాజు, గాది రాజు అర్జున్ రాజు, అల్లూరి సత్యనారాయణ రాజు, సాగి మురళీకృష్ణ, పంచగళ్ల సైమన్,రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి బాబు పాలకొల్లు పట్టణ టిడిపి అధ్యక్షులు జివి పొట్నూరు శ్రీనివాస్ ఉన్నమట్ల కపర్ధి తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత ప్రతి ఒక్కరి జీవితంలో ప్రధాన భాగం కావాలి..

మొదటిపేజీ తరువాయి

ఒక్కరి జీవితంలో భాగం కావాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే అనారోగ్య పరిస్థితులు దరి చేరవనున్నారు. ప్రతీ ఒక్కరు తడి, పొడి చెత్తలను వేరుచేసి, ఇంటింటికి వచ్చి చెత్త సేకరించే వారికి అందించాలన్నారు. తడిచెత్త నుండి సేంద్రియ ఎరువుల తయారీ ని చేపట్టి చెత్త నుండి సంపద సృష్టించాలన్నారు. రోడ్లపై ఎక్కడా చెత్త లేకుండా పంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. గాంధీజీ కన్న గ్రామ స్వరాజ్యం సంపూర్ణ పారిశుధ్యం నుండే ప్రారంభమవుతుందన్నారు. ప్రజారోగ్యానికి పారిశుధ్య కార్మికులు చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. పారిశుధ్య కార్మికులు ప్రతీ రోజు ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించి, కంపోస్ట్ యార్డ్ కు తరలించాలని, గ్రామంలో ఎక్కడా రోడ్లపై చెత్త లేకుండా చూడాలన్నారు. స్వచ్ఛ దివస్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ శనివారాన్ని 'బీట్ ది హీట్' థీమ్ తో మనం వేసవి వేడిమి నుండి ఇలాంటి కార్యక్రమంను చేపట్టడం జరుగుతోందన్నారు. ఆ మేరకు స్వచ్ఛత వైపు ఒక ముందడుగు వేద్దామన్నారు. వేసవి వేడిమి నుండి ఉపశమనం ఎలా పొందాలి ?అనే అంశానికి సంబందించి ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు దైనందిన జీవితంలో ఏదోఒక పనిమీద బయట ఎండలో తిరగాల్సి వస్తుందన్నారు. ఈ సీజనంలో ప్రధానంగా ప్రమాదకరం అన్నారు. మన పరిసరాలను కూడా అవి విషపూరితం చేస్తాయని తెలిపారు. ప్రతి పౌరుడు మూడవ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్రగా పాటించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం అన్నారు. ప్రతి ఇళ్ళు, ప్రతి కార్యాలయం, ప్రతి వాణిజ్య సముదాయంలో ఈ ఎలెక్ట్రానిక్ వ్యర్థం సేకరణ చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతినెల మూడవ శనివారాన్ని స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర పాటించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ప్రతి నెల స్వచ్ఛ దివస్ కార్యక్రమాల్లో భాగంగా.. జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. అధిక వేడిమి ఎదుర్కొనేందుకు ప్రజల్లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకుసూచించారు. వాతావరణంలో వచ్చే మార్పులకు అనుగుణంగా.. ప్రజల జీవన విధానాలు, ఆరోగ్య సూత్రాలను తప్పుగా పాటించాల్సి వుందన్నారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం కోసం.. నిధులు, సిబ్బంది ఉంటేనే సరిపోదని స్వచ్ఛందంగా స్వచ్ఛ సంకల్పం అవసరం అమ్మడు.రానున్న వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఇంటి పరిసరాల్లోకూడా రెండు మొక్కలను నాటి మన పరిసరాల్లో ఉష్ణోగ్రతను తగ్గించే విధానాన్ని అమలు చేయాలన్నారు. అందుబాటులో ఉన్న వనరులను ఆదాయ వనరుగా మార్చే దిశగా.. కేంద్ర ప్రభుత్వం "సూర్య ఘర్" పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ పథకం ద్వారా ఎలాంటి నిధుల పరిమితి లేదని, రాయితీలతో కూడా ఈ పథకాన్ని అందుబాటులోకి తీసుకొని రావడం జరుగుతోందన్నారు. ఈ పథకాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మన జిల్లాను ఆరోగ్య జిల్లాగా, కాలుష్య రహిత జిల్లాగా తీర్చిదడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం, ఇంటి దగ్గర, పనిచేసే చోట పరిశుభ్రతలతో మన రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రగా, స్వచ్ఛ ఆంధ్రగా, మన జిల్లాను స్వచ్ఛమైన కాలుష్య రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణాలు కూడా ఆదర్శంగా తీసుకునే స్థాయికి ప్రజలే తీసుకెళ్లాలన్నారు.గున్నంపల్లి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామ పంచాయతీగా, తీర్చి దిద్దేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ విషయంలో ఎవరో వచ్చి చేస్తారు అన్న ధోరణిలో కాకుండా.. మన పరిసరాలు, ఉన్న ఊరు శుభ్రత కోసం ప్రతి ఒక్క పౌరుడు పాటుపడాలన్నారు. ప్రస్తుత వేసవి సీజన్ లో అధిక ఎండ తీవ్రత కారణంగా ఎదురవుతున్న వేడిమితో ఎన్నో ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే పరిస్థితులు ఎదురవుతాయని ఈ వేడి నుండి మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ప్రతి కుటుంబ సభ్యులు శ్రద్ధ చూపాలన్నారు. స్వచ్ఛాంధ్రప్రదేశ్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. మన ఇళ్లల్లో ఉపయోగించిన వేస్ట్ వాటర్ ను విచ్చలవిడిగా రోడ్లపైకి వదలకుండా స్వచ్ఛందంగా పరిశుద్ధ్య చర్యలు చేపట్టేందుకు శ్రద్ధ చూపాలన్నారు. అలాగే.. ప్రధానంగా ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలకు అధిక వేడిమి నుండి ఎదుర్కొనేందుకు తగిన ఆరోగ్య చర్యలను తీసుకోవాలన్నారు. అందుకు సంబందించి డ్వామా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.ఈసందర్భంగాక్లాప్‌మిత్రలుకె. మహలక్ష్మ ణుడు, కె. అనుగ్రహం, బి. బసవయ్య, గ్రీన్ అంబాసిడర్ కె. శామ్యూల్, పంచాయతీ కార్యదర్శి జి.రామలక్ష్మిలను కలెక్టర్ పూలమాల, దుశ్శాలు వాలతో సత్కరించారు. కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఆర్డీఓ ఎం. వి. రమణ, జిల్లా పంచాయతీ అధికారి కె. అనురాధ, ఎంపిడిఓ పి .వి.వి., ప్రకాష్,తహసీల్దార్ సుబ్బారావు,వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## పాక్ ఉగ్రశిబిరాలపై భారత చర్యలకు ప్రపంచమంతా మద్దతు

మొదటిపేజీ తరువాయి

భారత ప్రభుత్వం చేపట్టిన చర్యలు ఉగ్రవాదానికి గట్టి బుద్ధి చెప్పటంతో పాటు ప్రపంచం మన దేశ ధైర్యాన్ని చూసిందన్నారు. భారతదేశం ఐదవ ఆర్థిక శక్తిగా ఎదగడం జీర్ణించుకోలేని కొన్ని దేశాలు అసూయతో కుట్రలు చేస్తున్నాయని,ఎవరు ఎన్ని కుట్రలు చేసినా సమర్ధవంతంగా తిప్పికొడతామని త్వరలోనే మూడవ ఆర్థిక శక్తిగా భారత నిలవడం ఖాయం అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో సైనిక శక్తి సామర్థ్యాలలో ప్రపంచంలోనే ఒక శక్తివంతమైన దేశంగా భారత్ నిలిచిందనటానికి ఆపరేషన్ సింధూరం ఘనవిజయం ఒక నిదర్శనమని అన్నారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఐక్యతకు చిహ్నంగా ఈ బైక్ ర్యాలీ నిలిచిందని, దేశ భద్రత విషయంలో భారత్ కు దీటైన ప్రత్యర్థి లేదన్నారు. న్యాయం, ధర్మం, ప్రజల సంక్షేమమే భారత దేశ సిద్ధాంతాలు అని పేర్కొన్నారు. ఈ తిరంగా బైక్‌ర్యాలీలో రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి,ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, జనసేన జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు, మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కలిదిండి వినోద్ వర్మ,మాజీ చైర్మన్ కొళ్ల నాగేశ్వరరావు,మాజీ మున్సిపల్ చైర్మన్ మెరగాని నారాయణమ్మ, పలువురు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి





**తణుకు,మేజర్‌న్యూస్ :** వాతావరణం సమతుల్యతను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ఎండ వేడి నుండి రక్షణ పొందాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడో శనివారం హిట్ ద బీట్ థీమ్ తో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తణుకు జిల్లా ఆసుపత్రి నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు ఆరి మిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. తొలుత హాస్పిటల్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం తణుకు ఆర్టీసీ బస్టాండ్ ఇన్ గేట్ కుడివైపున నిర్మించనున్న పింక్ టాయిలెట్స్‌కు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ శంకుస్థాపన చేశారు. ఆర్టీసీ ప్రాంగణం అంతా కలియతిరిగి పరిశుభ్రత పరిశీలించారు. కాంప్లెక్స్‌లో నిర్వహిస్తున్న హోటల్ ను, స్త్రీల మరుగుదొడ్లను పరిశీలించి డిపో మేనేజర్‌కు తగు ఆదేశాలు జారీచేశారు. అనంతరం ఆర్టీసీ ప్రాంగణంలో చలివేంద్రాన్ని ప్రారంభించి ప్రయాణికులకు చల్లని మజ్జిగను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రభుత్వం పెద్ద ఎత్తున పారిశుధ్య కార్యక్రమాలను పల్లెల్లో పట్టణాల్లో ఏర్పాటు చేసి పరిశుభ్రతకు కృషి చేస్తున్నదని, దీనికి ప్రజలందరూ సహాయ సహకారాలను అందించాలన్నారు. ముఖ్యంగా నీటి వనరులను కలుషితం కాకుండా జాగ్రత్తగా కాపాడుకోవాలని, ఇలా చేయకపోతే భవిష్యత్తులో నీరు అత్యంత ఖరీదైనదిగా మారుతుందని హెచ్చరించారు. చెట్లను విరివిగా ద్వారా నాటడం ద్వారా వాతావరణ సమతుల్యతను కాపాడుకో వచ్చునని, ఎండ వేడికి రక్షణ పొందవచ్చని తెలిపారు. శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ స్వచ్ఛత అనేది ప్రభుత్వం ఒక్కటే నిర్వహించడం చాలా కష్టమైన పని అని, స్వచ్ఛత అనేది ప్రతి ఒక్కరిలో ఏర్పడాలన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడంతో చెత్త పేరుకు పోయి రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన పడతామని,సీజనల్ వ్యాధులను ఎదుర్కోవడం మన అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్, డిసిహెచ్ఎస్ డాక్టర్ పగడాల సూర్యనారాయణ, హాస్పటల్ సూపరింటెండెంట్ వి.అరుణ, ఆసుపత్రి అభివృద్ధి సంఘం సభ్యులు కామరాజ్, ఆర్టీసీ డిపో మేనేజర్ సప్ప శ్రీధర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గుణ్ణంపల్లిలో అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ





## – చేసిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** వేసవి దృష్ట్యా గర్భిణీలు, పిల్లలు, బాలింతల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అంగన్వాడీ సిబ్బందిని ఆదేశించారు.ద్వారకా తిరుమల మండలం గుణ్ణంపల్లిలో శనివారం పలు కార్యక్రమాలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి అక్కడ మహిళలు, పిల్లలకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రస్తుత వేసవిలో రికార్డ్ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున గ్రామంలోని గర్భిణీలు, బాలింతలు, పిల్లల ఆరోగ్యంపై అంగన్వాడీ సిబ్బంది ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడంతో పాటు వేసవిలో తీసుకోవాలని చర్యలపై వారికి అవగాహన కలిగించాలన్నారు.పిల్లలు, గర్భిణీలు, బాలింతలల్లో పౌష్టికాహార లోపం లేకుండా చూడాలని, వారికి అందరికీ పోష్టికాహార కిట్లను పంపిణీ చేసి, వాటిని వారు వినియోగించుకునేలా చూడాలన్నారు. గర్భిణీలలో రక్తహీనత లేకుండా చూడాలని, వైద్య సిబ్బంది ద్వారా గర్భిణీలకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని,గర్భిణీలు, పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు ఇప్పించాలన్నారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం ఆవరణలో నిర్మిస్తున్న వాననీటి సంరక్షణ పనులను కలెక్టర్ పరిశీలించారు.కార్యక్రమంలోజంగారెడ్డిగూడెం ఆర్డీఓ ఎం.వి.రమణ,జిల్లా పంచాయతీ అధికారి కె.అనురాధ,ఎంపిడిఓ పి.వి.వి. ప్రకాష్, తహసీల్దార్ సుబ్బారావు, అంగన్వాడీ సిబ్బంది,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మేడపాడు జెడ్పి హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం




**యలమంచిలి,మేజర్ న్యూస్:** మండలం లోని మేడపాడు జిల్లా పరిషత్తు హైస్కూల్లో చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం ఆత్మీయ అనురాగాల మధ్య సాగింది. 2010 –11 విద్యార్థులు ఒక సమూహంగా ఏర్పడి సమావేశమయ్యారు. 15 సంవత్సరాల తరువాత కలుసుకున్న తరుణంలో ఒకరి యోగ క్షేమాలు ఒకరు తెలుసుకుని పులకరించుకున్నారు. ఒకరిపై ఒకరు ఎంతో వాత్సల్యతతో అలింగనం చేసుకున్నారు. చదువుకునే రోజుల్లో జరిగిన ముచ్చట్లను జ్ఞాపకం చేసుకుని సంబరపడ్డారు. ఆనాటి చదువుకున్న రోజుల్లో జరిగిన అల్లరి ఆటపాటలు గుర్తు చేసుకుని నెమరు వే సుకున్నారు ఈ సందర్భంగా వారికి చదువులు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించారు. అనంతం గురువుల ఆశీర్వాదాలు తీసుకున్నారు పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయంగా రూ.20 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంబాల నాగేశ్వరరావు మనోజ్ యోగేష్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లు అడిగే పద్ధతి మార్చుకోవాలి





## – లేకుంటే వైసిపి మరో సినిమా చూడాల్సి వస్తుంది : విప్ 'బొలిశెట్టి '

**పెంటపాడు,మేజర్ న్యూస్ :** శనివారం పెంటపాడు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు పుల్ల బాబి అధ్యక్షతన ఎం.వి.ఆర్ గ్రాండ్ లో జరిగిన ఈ కార్యక్రమం లో పెంటపాడు మండలం జట్లపాలెం గ్రామం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి భారీ గా ఎంపీటీసీ లు సర్పంచ్ లు జనసేన పార్టీలో చేరారు. జట్లపాలెం ఎంపీటీసీ కట్టు బోయిన వెంకటలక్ష్మి, సర్పంచ్ కండవల్లి మణి రాజు, జట్లపాలెం, కట్టుబోయిన కృష్ణ ప్రసాద్, మాజీ ఎంపీటీసీ గుమ్మల్ల రత్నరాజు, సొసైటీ బోర్డ్ డైరెక్టర్, మాజీ సర్పంచ్ కట్టు బోయిన భాస్కర్, కుదెళ్ల భాస్కర్ తదితరులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ జనసేన కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి మాట్లాడుతూ గడిచిన 10 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం హయాంలో పార్టీలకతీతంగా పనిచేశామని ఎవరిని కించపరచలేదని ఆయన గుర్తు చేశారు. దానికి ఉదాహరణ వైసిపి ఓటమి అని, నేడు ప్రజలు వారిని తిరస్కరించి కూటమికి కర్తవ్యాన్ని గుర్తు చేశారని అన్నారు.ఎంపీటీసీ ,జడ్పిటిసి, సర్పంచ్ పదవులు చేస్తున్న వారందరూ నేడు కూటమిలో ప్రజల మధ్య తిరుగు తున్నారు అంటే దానికి కారణం పవన్ కళ్యాణ్ అన్నారు. రాజకీయాల్లో శత్రుత్వాలను పెంచుకుని పోతే ప్రజలకు సేవ చేసే సమయం తగ్గుతూ పోతుందని, కావున ఉన్న సమయాన్ని సద్వినియోగపరుచుకుని ఈ ఐదేళ్లపాటు ప్రజాసేవలో ప్రతి నాయకుడు నడుం బిగించి ముందుకు రావాలని అన్నారు. బెదిరింపులు, కత్తులు, బాంబులు చూపించి ప్రజల వద్ద నుండి ఓట్లు అడిగే పద్ధతిని మార్చుకోవాలని లేకుంటే వైసిపి ప్రభుత్వం మరోసారి సినిమా చూడాల్సి వస్తుందని అన్నారు. 10 నెలల కూటమి పరిపాలకు ఉక్కిరి బిక్కిరి అవుతున్న జగన్‌కు ఈడి కేసుల ద్వారా సినిమా కనబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి మధులత, సబ్జా సుబ్బు, అడపా ప్రసాద్, మైలవరపు పెద్దబాబు, పైపోయిన రఘు, వర్తనపల్లి కాశి, పాలూరి వెంకటేశ్వరరావు, కుదుళ్ళ శ్రీనివాస్, ఎంపీటీసీలు సర్పంచులు జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో ఒకటిగా పేరుగాంచిన చిన్న వెంకన్న ఆలయానికి శనివారం ఉదయం రాజమండ్రి పార్లమెంట్ అధ్యక్షులు,రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మాజీ మంత్రివర్యులు కె ఎస్ జవహర్ విచ్చేశారు.ఆయనకు ఆలయ అధికారులు పండితులు తూర్పు గోపురం వద్ద పూర్ణకుంభ స్వాగతం పలుకగా ప్రదక్షిణలు అనంతరం స్వామి వారిని,పద్మావతి, ఆండాళ్ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామి వారి శేష వస్త్రాన్ని ప్రసాదాలు అందించారు. దేవాలయ ఈవో ఎన్ వి సత్యనారాయణమూర్తి స్వామి వారి జ్ఞాపకాలు అందించారు. ఈ క్రమంలో టిడిపి పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ, మండల నాయకులు పోలిన శ్రీనువాస్, ఏపూరి దాలయ్య,చిగురుపల్లి సామ్యూల్,మొగతడకల శ్రీనివాసరావు, ఇమ్మడి రత్నాజీ,మట్టపర్తి రూపేష్ కుమార్,బొట్ల సాయి,మద్దిపాటి రత్నాజీ,సాయిలు రమేష్, గువ్వల మావుళ్ళ,కురపాటి రమేష్, పాకనాటి శేషు,ఏపూరి కిషోర్, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

## శాశ్వత నిత్యాన్నదాన పథకానికి రూ.5లక్షల విరాళం



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** శ్రీ ఒప్పులు మాతా నిత్య అన్నదాన పథకానికి టి.తాడిమళ్ల కు చెందిన చింతల మోహన్ వెంకట దొరబాబు కుటుంబ సభ్యుల పేరున శ్రీ స్వామి వారి శాశ్వత అన్నదాన పథకంనకు రూ.5,20,118లు విరాళం చెల్లించారు. వారికి అన్నదానం సూపరింటెండెంట్ డి.వి.యన్.రాజు విరాళలకు సంభంధించిన బాండ్లు అందజేసి దాతలకు శ్రీ స్వామి వారి ప్రత్యేక దర్శనము కల్పించారు.

## 29వ తేదీ నుండి జరిగే గోగులమ్మ తల్లి జాతరకు ఏర్పాట్లు



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం కడకట్ల గ్రామదేవత శ్రీ గోగులమ్మ తల్లి జాతర సందర్భంగా అమ్మవారి పందిరి రాట ముహూర్త కార్యక్రమాన్ని శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ నెల 29వ తేదీన నుండి జూన్ 8వ తేదీ వరకు జరగనున్న ఈ జాతరను ప్రభుత్వ విప్, బొలిశెట్టి శ్రీనివాస్ ప్రారంభిస్తారు.11రోజుల పాటు జరిగే గోగులమ్మ తల్లి జాతర లో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.జాతర పురస్కరించుకొని కడకట్ల అన్ని వార్డుల్లోనూ విద్యుత్ దీపాలతో అలంకరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రామిశెట్టి సురేష్,వసుంధర రెడీమేడ్ వడ్డీ కాసులు,శ్రీనివాస్ రెడీమేడ్ ఆవుల శ్రీనివాస్,రామిశెట్టి వెంకటేశ్వరరావు,గాది శ్రీను, పెన్నాడ ప్రసాదు,తోటనాగు, బడేటి శివ,గాది తాతాముని, తిరుమల బిల్డర్స్ అధినేత తిరుమళ్ళ సూరిబాబు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు పెంట రాజేశ్వరి,పల్లి విక్రమ్, పసలపూడి రాంబాబు, సురపు సుబ్బయ్య, దాగారపు నాగు,మానే వరప్రసాద్, చిన్న పెద్దిరాజు,పెద్ద పెద్దిరాజు, గోగులమ్మ అత్తింటి వారు, పుట్టింటి వారు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ కార్యదర్శిల నిర్ణయాలపై భగ్గుమన్న రైతులు

- కమిషన్ ఇవ్వని వారిపై వ్యక్తిగత కక్షలకు పోతున్న కార్యదర్శులు
- ఏజెన్సీలో ఉన్న సొసైటీలపై తక్షణమే ఏసీబీ విచారణ చేయాలి



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్** : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శులు వ్యక్తిగత నిర్ణయాలతో రైతులను అభాష్పాలు చేస్తూ, కమిషన్లు ఇవ్వని వారిని మాట వినని రైతులను బహిరంగ ప్రకటనల ద్వారా అవమానిస్తున్నారని తక్షణమే జీలుగుమిల్లి సహకార సంఘం కార్యదర్శి పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. శనివారం జనసేన అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్ కు వారి నివాసంలో సొసైటీలలో బకాయిలు ఉండి చనిపోయిన వారి బకాయిలను రద్దుచేసి, బ్రతికున్న రైతుల అప్పులను వన్ టైం సెటిల్మెంట్ చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని రవికుమార్ కు రైతులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గంలోని జీలుగుమిల్లి,దర్భగూడెం, ములగులం పల్లి, రెడ్డి గణపవరం సొసైటీల పరిధిలోని రైతులు మాట్లాడుతూ సొసైటీలలో ఏళ్ల తరబడి స్థానికంగా ఉన్న వ్యక్తులు కార్యదర్శులుగా పని చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. రుణాలు మంజూరు చేసే సమయంలో కమిషన్ ఇచ్చిన వారికి ఒక లెక్క ఇవ్వని వారికి మరో లెక్కన చూస్తున్నట్లు ఆరోపించారు. ప్రభుత్వానికి చెందిన సొసైటీలను నిర్వీర్యం చేసే ఆలోచనతోనే కార్యదర్శులు సొంత నిర్ణయాలతో నడుస్తున్నారని అది రైతులకు శాపంగా మారిందని పేర్కొంటున్నారు. గత ప్రభుత్వాలు రుణమాఫీలు చేస్తామని ప్రకటించి కొద్దిగొప్ప రుణమాఫీ చేస్తే కార్యదర్శులకు నచ్చని రైతులను అర్హత లేకుండా చేసినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వాలు రుణమాఫీలు చేస్తాయని ఆశగా ఉన్న రైతుల బకాయిలన్నీ దీర్ఘకాలిక బకాయిలుగా మిగిలిపోయినట్లు వెల్లడించారు. గత 30 సంవత్సరాల నుంచి బకాయిల దారుల నుంచి ఒక్క రూపాయి కూడా వసూలు చేయని కార్యదర్శులు నేడు రైతుల పేర్లను ఎటువంటి నోటీసులు లేకుండానే బహిరంగ ప్రకటనతో అల్లరి పాలు చేస్తున్నట్లు ఆరోపించారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక, అప్పుల్లో కూరుకు పోయామని, ప్రభుత్వం మానవత్వంతో స్పందించి సహకార సంఘాల్లో అప్పులు తీసుకుని మరణించిన వారి ఖాతాలను రద్దుచేసి బ్రతికున్న రైతుల అప్పులను ఓటీఎస్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. సహకార సంఘాలు ఒకటికి పది రెట్లు అయినా అప్పులు చెల్లించాలని ఒత్తిడి చేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. సొసైటీలో మాముళ్లు పుచ్చుకోవడానికి అలవాటు పడిన అధికారులపై ఏసీబీ విచారణ చేపట్టాలని రైతు యాండ్ర రాజేంద్ర బాబు ఉన్నతాధికారులను కోరారు. ఈ సందర్భంగా జనసేన అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్ మాట్లాడుతూ ఏజెన్సీలోని సొసైటీ కార్యదర్శిల తీరును రైతులకు జరుగుతున్న అన్యాయంపైన, సమస్యలపై జిల్లా కలెక్టర్ కు, ఎమ్మెల్యే బాలరాజుకు, జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ కు, గ్రామీణ అభివృద్ధిశాఖ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోరైతులు రాయిసుబ్బారావు, గన్నిన సూర్యచంద్రరావు, కొప్పుల సుబ్బారావు, పేరాబత్తుల లక్ష్మీనారాయణ, కొప్పుల శ్రీను, కొల్లూరి పద్మనాభం,తూంపాటి దుర్గారావు, గద్దె దుర్గారావు, ఉలవల ముత్యం, పైదా వెంకటేశ్వరరావు, జంగా గణపతి, వనమా వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో పలు కార్యక్రమాలు



**కుక్కునూర్,మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శుక్రవారం మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కివ్వక గ్రామంలో చలివేంద్రాన్ని తాసిల్దార్ రమేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలోని భాగంగా 15 గ్రామ పంచాయతీలో చలివేంద్రాలు ర్యాలీలు గ్రీన్ అంబాసిడర్లను సన్మానించడం చెత్తతో సంపతి కేంద్రాలను పరిశీలించటం పశువుల నీటి తొట్టెలను పరిశీలించటం ఇంకుడు గుంతలను పరిశీలించటం ఇలా మొదలైన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నరసింహారావు ఏఈ వీరస్వామి పంచాయతీ కార్యదర్శులు ధర్మ గోవిందు లక్ష్మీ ప్రసన్న నాగబాబు ఎం ఆర్ సి రమేష్ సర్పంచులు సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాఖా గ్రంథాలయం లో ఎండ తీవ్రత పరిరక్షణపై సూచనలు



**నరసాపురం, మేజర్ న్యూస్** : ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాల యంలో జరుగుతున్న వేసవిజ్ఞాన తరగతులలో భాగంగా శనివారం ఎండ తీవ్రత తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. పుస్తక పఠనం గుడ్ హ్యాండ్ రైటింగ్ యోగ క్లాసులతో పాటు, ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాల కథా సమ్మేళనం జూమ్ కథల పోటీలలో పాల్గొవాలనే అభిలాష గల చిన్నారులకు వ్యాఖ్యాతసాహితీవేత్త రెడ్డప్ప ధవేజి వివరించారు. నిజ జీవితం లో చూచినవి, విన్నవి ఒక క్రమపద్ధతి లో అక్షర రూపంలో ఇవ్వడమే రచన అని కథా అనేది రచన ప్రక్రియలో ఒక భాగం అని తెలియ చేశారు. కథ నియమాలను వివరిస్తూ సుధీర్ మోహన్ మాట్లాడుతూ కథ రాయడానికి ఒక 4 నియమాలు పాటించలని స్టోరీ లైన్..కథ నేపథ్యంపాత్రలు సన్నివేశాలుకథలో పాత్రల మధ్య సంఘర్షణ కొసమెరుపు ఉండాలని కొన్ని కథలను ఉదాహరణలతో వివరించారు. ఈ కథల పోటీలలో పాల్గొన్న వారికే సర్టిఫికెట్స్ ఇవ్వబడతాయన్నారు. 30వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల లోపు కథలకు సంబంధించిన వివరాలను ఈ సమ్మర్ క్యాంప్ నందు అందచేయాలని గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కేజే ఎస్ ఎల్ కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త సుబ్బారావు, డాక్టర్ అమ్మాజీ బిజిబిఎస్ ఉమెన్స్ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్,గిల్లి శ్రీనివాస్ స్కూల్ అసిస్టెంట్, బాబు శ్రీ అల్లూరి కేంద్ర అధినేత, సిఆర్పి కృపారావు,సూర్యం బాబు, భట్టిప్రోలు సత్యనారాయణ న్యాయవాది ఎర్రం శెట్టి పనికర్ ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి వేడిని తట్టుకునే ఖద్దరు వస్త్రాలు ధరించాలి



**ముదినేపల్లి,మేజర్ న్యూస్** : వేసవి వేడిని తట్టుకునే ఖద్దరు వస్త్రాలు ధరించాలని టిడిపి నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని వడాలి , ముదినేపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వేసవిలో ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా ప్రతిఒక్కరు వడదెబ్బకు గురికాకుండా ఎక్కువ నీటిని, మజ్జిగను తీసుకోవాలన్నారు. ఎండలో తిరగకుండా జాగ్రత్త పడాలన్నారు. ప్లాస్టిక్ ను బహిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వై శ్యామ్ సుందర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ బి సుందరమ్మ ,వీఆర్వో పద్మ ,యర్ర రాంబాబు ,బాషింశెట్టి కిషోర్ , ఉపాధి హామీ కూలీలు , డ్వాక్రా మహిళలు,ఆశ వర్కర్లు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మంత్రి 'నాదేండ్ల ',ఎమ్మెల్యే 'చిర్రి' కృషితో ఏజన్సీ వాసులకు బస్సు ఏర్పాటు



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్** : రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ ఆదేశాలతో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో గిరిజనులకు బస్సు సౌకర్యం కల్పించారు. బుట్టాయిగూడెం మండలం పులిరామన్నగూడెంలో మంత్రి నాదెండ్ల మనోహర్ ఇటీవల పర్యటించిన సమయంలో గిరిజనులు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. అయితే ఆ సమస్య పై ఉన్నతాధికారులతో చర్చించిన మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాలతో శనివారం ఉదయం ఆర్టీసీ అధికారులు జంగారెడ్డిగూడెం, కన్నాపురం, మీదుగా పులిరామన్నగూడెం వరకు బస్సు సర్వీస్ సదుపాయాన్ని కల్పించారు. దీనితో గిరిజన ప్రజల ముఖాల్లో చిరునవ్వులు పులకరించాయి. ఎన్నడూ లేని విధంగా తమ గ్రామం కు బస్సు సౌకర్యం కల్పించడం పై ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సారద్యం లో మంత్రి పర్యటన అనంతరం గిరిపుత్రుల సమస్యలు పరిష్కరించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే బాలరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

# చలివేంద్రాన్ని పారంభించిన జెడ్పి చైర్ పర్సన్ పద్మశ్రీ




**ఏలూరు,మేజర్ న్యూస్** : ప్రస్తుత వేసవిలో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదయ్యే అవకాశం ఉందన్న వాతావరణ హెచ్చరికల దృష్ట్యా ప్రజలు జాగ్రత్త వహించాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. జిల్లా పరిషత్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శనివారం చైర్ పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పద్మశ్రీ మాట్లాడుతూ తీవ్ర వేసవిలో ప్రజలకు తాత్కాలిక ఉపశమనం కలిగించేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ శ్రీ కె. భీమేశ్వర్ గారు, జిల్లా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల భుజస్కంధాలపై పరిసరాల పరిశుభ్రత





తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ : తాడేపల్లిగూడెం పురపాలక సంఘ కార్యాలయం నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పరిసరాల పరిశుభ్రత పారిశుధ్య కార్మికుల బుజస్కంధాలపై ఉందనిఅన్నారు.ముందుగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, రాష్ట్ర భవన,ఇతర నిర్మాణ కార్మికుల చైర్మన్ గా నియమించిన వలవల బాబ్జినీ,ఆంధ్రప్రదేశ్ టైలరింగ్ అసోసియేషన్ చైర్మన్‌గా పదవి అందుకున్న ఆకాశపు స్వామికి శాలువాగప్పి పుష్పగుచ్ఛం అందించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మునిసిపల్ పారిశుద్ధ్య ఉద్యోగస్తులకు సన్మాన కార్యక్రమం చేపట్టారు. బలుసులమ్మ అమ్మవారి దేవస్థానం దగ్గర మొక్కలు నాటారు. అక్కడనుండిర్యాలీగా తాడేపల్లిగూడెం పోలీస్ స్టేషన్ దగ్గర బొలిశెట్టి శ్రీనివాస్ సేవా సమితి ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలంతాఆంధ్రరాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా నిలపాలంటే స్వచ్ఛ నియోజకవర్గానికి ప్రజలు నడుంబిగించాలని, మనం స్వచ్ఛంగా ఉన్న నాడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఆయన కోరారు. పరిసరాల పరిశుభ్రత పారిశుద్ధ్య కార్మికుల బుజ స్కంధాలపై ఉందని, కార్మికులు ఆరోగ్యంగా ఉన్ననాడే నియోజకవర్గ ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. గడిచిన ప్రభుత్వ వైఫల్యాల వల్ల నియోజకవర్గంలో లక్ష టన్నుల చెత్త పేరుకుపోయిందని అన్నారు. ప్రభుత్వం భూమిని సేకరించి అందులో 10 ఎకరాలను కంపోస్ట్ యాడ్,మరో 4 ఎకరాలను విద్యుత్ ప్లాంట్‌ల నిర్మాణానికి 2014 నుండి 19 వరకు కౌన్సిల్ తీర్మానం చేసి అమలు జరపడానికి సిద్ధంగా ఉండగా గత ప్రభుత్వం ఈ పనులను తుంగలో తొక్కిందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం చెత్తను కంపోస్ట్ మలచి ఎరువుల రూపంలో వినియోగించేందుకు అడుగులు వేస్తున్నామని,ఈ కారణంగా ప్రభుత్వానికి ఆదాయం చేకూరుతుందన్నారు. ముందుగా కమిషనర్ ఏసుబాబుకార్యక్రమంలో పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు పట్నాల రాంపండు, జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, జనసేన తెలుగుదేశం బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెత్త నుండి సంపద తయారీలో ఎంపీటీసీ,సర్పంచ్‌కి బహుమతి



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** పారిశుద్ధ్య రహిత గ్రామపంచాయతీగా పి.అంకంపాలెం గ్రామ పంచాయతీని తీర్చిదిద్దినందుకు సర్పంచ్ బుద్ధ జగ్గారావు, ఎంపీటీసీ నాలి శ్రీను లను బహుబతులు ఇచ్చి అధికారులు సత్కరించారు. ఈ సందర్భంగా డిఎల్ పి ఓ రజ వల్ల, ఎంపీడీవో నిఖిల్ మధుచరణ్ మాట్లాడుతూ పారిశుద్ధ్య పనుల నిర్వహణలో పి.అంకంపాలెం ప్రథమ స్థానంలో ఉందని అన్నారు.

గ్రామంలో పారిశుధ్య నిర్వహణ చేయడమే కాకుండా చెత్త నుండి సంపద సృష్టించడంలో ప్రజాప్రతినిధులు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా గ్రామ పంచాయతీలో పనిచేసే పారిశుధ్య కార్మికులను వారు అభినందించారు. ఈసందర్భంగా ఎంపీటీసీ నాలి శ్రీను మాట్లాడుతూ గ్రామం పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని పారిశుధ్య పనులకు తామంతా కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టిన అదే ప్రజలకు చేరవేసేందుకు తాము నిత్యం కృషి చేస్తూ ఉంటామని అన్నారు ప్రజలంతా తమకు అన్నివేళలా సహకారం అందిస్తారని అన్నారు.ఈసందర్భంగా పారిశుధ్య రహిత గ్రామపంచాయతీగా అవార్డు తీసుకునేందుకు కృషిచేసిన పారిశుధ్య కార్మికులకు గ్రామపంచాయతీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# జనసేన నేత నాగేంద్ర కుటుంబానికి రూ1.5 లక్షల సహాయం

### - కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి సహాయపడతా : విప్ బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ : తాడేపల్లిగూడెం సవితృపేట15వ వార్డు జనసేనికుడు గంధం నాగేంద్ర అకాల మరణాన్ని చింతిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి 1,50వేలు రూపాయలు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికలలో తన గెలుపు కొరకు అవిశ్రాంతం పోరాడిన జనసైనికుడు గంధం నాగేంద్ర తమ కుటుంబంలో ఒక సభ్యుడని, వడదెబ్బ కారణంగా ప్రాణాలు కోల్పోయి, అందరిని శోకసంద్రంలో మిగిల్చారని బొలిశెట్టి అన్నారు.

నాగేంద్ర పార్టీకి చేసిన సహాయ సహకారాలనుపార్టీ ఎన్నటికీ మరువబోదని పార్టీ తరపు నుండి తన వంతు సహాయంగా రూ1,50 వేలు సవితృపేట జనసేన కార్యకర్తలనుండి మరొక రూ.50 వేలు ఆర్థిక సాయంగా అందించనున్నా మన్నారు. సవిత్రుపేట 15వ వార్డు జనసేన ఇన్చార్జ్ అడబాల రామారావు పత్యాల వెంకన్న పజ్జురి శ్రీను, లక్ష్మిశెట్టి కిరణ్ కుమార్, సుంకర శ్రీను, గూడవల్లి రవణ వర్తనపల్లి కాశి, అడ్డగర్ల



సురేష్,గట్టం నాని, చాపల రమేష్, మలపాక చిట్టి, సవితృపేట జనసేన నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాలను పెంపొందించాలి : పిఓ శ్రీరాములు



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** వర్షపునీరు వృధా కాకుండా ఇంకుడు గుంతలను తవ్వి భూగర్భ జలాలను పెంపొందించాలని ఐటీడీఏ పీవో శ్రీరాములు నాయక్ కోరారు. మండలంలోని కోట రామచంద్రపురం ఐటీడీఏ వద్ద స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్నిశనివారంనిర్వహించి ఇంకుడుగుంటలను తవ్వారు.

ఈసందర్భంగా పిఓ శ్రీరాములు నాయక్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకునేలాచూసుకోవాలనిఆయన సూచించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసినఈ కార్యక్రమాని ప్రజల్లోకి తీసుకువెళ్లి వారిని చైతన్యవంతులుగా చేయాలని అన్నారు.ప్రతి ఒక్కరూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అనంతరం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నీరు - మీరుపై అవగాహన



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** స్వచ్ఛఆంధ్రలోభాగంగా 3వ శనివారం పాలకొల్లు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నీరు–మీరు అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్,ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలిపారు.

## జ్ఞాని జైల్ సింగ్ అవార్డు అందుకున్న కంచన రమేష్



**విజయవాడ/నర్సాపురం, మేజర్‌న్యూస్ :** పట్టణానికి చెందిన కంచన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచన రమేష్ నాయుడుకు అరుదైన గౌరవం దక్కింది. ఆంధ్ర ప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్, పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి జ్ఞాని జెయిల్‌సింగ్ జాతీయస్థాయి పురస్కారాన్ని రమేష్‌అందుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ 5వ వార్షికోత్సవం సందర్భంగా పత్రికా స్వేచ్ఛ దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ సారధ్యంలో వినోద్, ఆదరణ, అడవికొలను,గోరక్షణ, విశ్వకర్మ తదితర స్వచ్ఛంద సంస్థల నిర్వహణలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసన మండలి మాజీ చైర్మన్, ప్రభుత్వ సలహాదారు యం.ఏ షరీఫ్ చేతుల మీదుగా రమేష్ నాయుడు జ్ఞాని జెయిల్ సింగ్ జాతీయస్థాయి అవార్డును అందుకున్నారు.

చిన్నతనం నుంచి,కంచన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రమేష్ చేసిన సేవలను,నర్సాపురం రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలైన బాలికకు చేసిన ఆర్థిక సాయాన్ని,హైదరాబాద్లో క్యాన్సర్ రోగికి చేసిన వైద్య సేవలను తెలుసుకుని జ్ఞాని జెయిల్‌సింగ్ జాతీయ స్థాయి అవార్డును అందించామని జ్ఞాని జైల్ సింగ్ జాతీయ స్మారక పురస్కారాల అధ్యక్షుడుగా అడవికొలను ట్రస్ట్ చైర్మన్ అడవికొలను వేణుగోపాల్ కృష్ణ,కోఆర్డినేటర్,ఏపీజేయూ వర్కింగ్ ప్రెసిడెంట్ కాకుమాను వెంకట వేణు,కన్వీనర్ గాదంశెట్టి శేఖర్ బాబు తెలిపారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర






## ఉష్ణతాపం నుంచి ఉపశమనం అంశంతో కార్యక్రమం నిర్వహణ

**ఏలూరు,మేజర్‌న్యూస్ :**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ శాఖలు,సంస్థల ఆధ్వర్యంలో మూడవ శనివారం సందర్భంగా స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో చేపట్టారు. ఈ నెలలో అంశంగా ఉష్ణతాపం నుంచి ఉపశమనం(బీట్ ద హీట్) రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేయడంతో ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఆధ్వర్యంలో ఉష్ణతాపం నుంచి వడగాల్పుల నుంచి ఉపశమనం కల్పించే చర్యలు చేపట్టారు.జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నెలరోజుల పాటు చేపట్టేందుకు వీలుగా శనివారం నుంచి కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సందర్శకుల కోసం తాగునీటి వసతిని ఏర్పాటు చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది శ్రమదానం చేసి కార్యాలయాలను, ఆవరణలను శుభ్రపరిచే కార్యక్రమంలో పాల్గొన్నారు.

పలుచోట్ల ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చలివేంద్రాలనుఏర్పాటు చేశారు.జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయంను, పరిసరాలను సిబ్బంది శుభ్రంచేసి, పక్షులకు, పశువులకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించారు.జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో పవర్ పేటలో చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. కైకలూరు సిహెచ్ సిలో డిసిహెచ్ ఎస్ డాక్టరు పాల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు, పత్తేబాధ రైతు బజారు వద్ద ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు, ఎస్సీ కార్పొరేషన్ యం.ముక్కంటి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు,ఆర్డబ్ల్యుఎస్ శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రాలు, డిఆర్డిఏ పిడి ఆర్.విజయ రాజు ఆధ్వర్యంలో పక్షులకు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు.

## రైతు సేవా కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసిన జెసి రాహుల్ కుమార్



**పోడూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని పెనుమదం గ్రామంలో రైతు సేవా కేంద్రం, అప్పన్న చెరువు గ్రామం కుమార్ రైస్ ఇండస్ట్రీస్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు వివరములు పరిశీలించి, రైతులతో మాట్లాడారు. రైతులకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని అన్నారు. రైతులకు అవసరమైన గన్ని బ్యాగులు,రవాణా వాహనాలు,హమాలీలు,ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాల ని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు సయ్యద్ మూలాన ఫాజిల్,అగ్రికల్చరల్ ఏవో సత్యనారాయణ,సిఎస్‌డిటి.నాగదేవి,వీఆర్వోలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ రాంబద్ర రాజు,నీటి సంఘం అధ్యక్షులు దొరబాబు,పెనుమదం టిడిపి అధ్యక్షులు కడలి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వచ్ఛభారత్



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** పంచారామ క్షేత్రాలలో ఒకటైనశ్రీ క్షిరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు ప్రభుత్వం ఆదేశాలు మేరకు 3వ శనివారం సందర్భంగా స్వచ్ఛ భారత్ నందు దేవాలయ సిబ్బంది 16 మంది పాల్గొన్నారు. ప్రతి నెల మూడవ శని వారం స్వచ్ఛ భారత్ నిర్వహిఇంచటం జరుగుచున్నది. సచభారత్ ను ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముచర్ల శ్రీనివాసరావు సూపరింటెం డెంట్ పి.వాసు పర్యవేక్షణ చేశారు.

# కాపులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి





## - ఉచిత విద్య ,వైద్యం అందించాలి

**కైకలూరు,మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జై కాపు సేన వ్యవస్థాపక అధ్యక్షులు బసవ చిన్నబాబు రాష్ట్ర అధ్యక్షులు డల్లపు కొండ వెంకన్న బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జైకాపురాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ గా తిరుమల శెట్టి కొండలరావు మరియు లీటర్‌సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా లక్కీ శెట్టి బాలాజీని నియమిం చారు. వారికి రాష్ట్ర అధ్యక్షులు బెల్లపు కొండ వెంకన్న బాబు నియమక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బెల్లపుకొండ వెంకన్నబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పేద కాపుల పై ప్రత్యేక దృష్టి సాధించాలని అలాగే కాపులకు విద్య వైద్యం ఉచితంగా అందించేలా న్యాయం చేయాలి అన్నారు. అలాగే రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరిగిన కృషి చేయాలని కాపు సామాజిక వర్గాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కాపులకు 5శాతం రిజర్వేషన్ కల్పించాలనికోరారు.త్వరలోరాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుని, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని జై కాపు సేన తరపున కలిసి కాపు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జై కాపు సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు సమ్మిట వెంకన్నబాబు,చిట్టూరి రవీంద్ర, మేడేపల్లి కనక రామకృష్ణ,ప్రధాన కార్యదర్శిలు మొహమాట అనిల్ బాబు, గుంటూరు జిల్లా అధ్యక్షుడు ఎడ్లపల్లి దానారావు పల్నాడు జిల్లా అధ్యక్షులు అన్నదాసు శ్రీనివాసరావు, గుంటూరు జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు వానమపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యం :

### వైసీపీ నేత యడ్ల తాతాజీ



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** మాజీ డిసిఎంఎస్ చైర్మన్, వైసీపీ నాయకులుయడ్లతాతాజీ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు,ఈ సందర్భంగా తాతాజీ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని తన తండ్రి ఎడ్ల గణే శ్వరరావు పేరున చారిటబుల్ ట్రస్టు నిర్మించి అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తున్నామని, ఇంకా అనేక కార్యక్రమాలు చేయాలని సంకల్పం తో ముందుకు వెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలోపాలకొల్లు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాల రావు,పెదపాటి పెద్దిరాజు,ఖండవల్లివాసు,మాజీ కౌన్సిలర్ కొర గింజల శ్రీనివాసరావు, మాజీ పెద్ద గోపురం చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు,రామానుజు పెద మధు, విప్పర్తి నవీన్, వడ్లమూడి విశా క్ తదితరులు పాల్గొని తాతాజీ శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి





**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి శనివారం ద్వారకా తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ని దర్శించుకున్నారు. కలెక్టర్‌కు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి అంతరాలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదపండితులు జిల్లా కలెక్టర్ కు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు కలెక్టర్ కు స్వామి వారి తీర్థ ప్రసాదాలను, చిత్రపటాన్ని అందించారు. అనంతరం కలెక్టర్ వెట్రిసెల్వి ఆలయంలోని గోశాలలో గోపూజ చేసి,గోసేవ చేశారు. జంగారెడ్డిగూడెం ఆర్డీఓ రమణ,ఆలయ ఈఓ మూర్తి, ఏ ఈఓ నటరాజన్,తహసీల్దార్, ప్రభృతులు పాల్గొన్నారు.

## విజయవంతంగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం






**లింగపాలెం మేజర్ న్యూస్ :** లింగపాలెం మండలంలో 22 గ్రామపంచాయతీలో స్వచ్ఛ- ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా లింగపాలెం గ్రామ పంచాయతీలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం, హరితరాయిబారులను సన్మానించడం ,ప్రతిజ్ఞ , ర్యాలీలు పశు వుల నీటితొట్టి ఉపయోగించడం కొత్తగా మంజూరైన మరుగుదొడ్లను పరిశీలించడం మొదలైన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టీ హేమలత డివిజనల్ పంచాయతీ అధికారి పి సుందరి స్థానిక ఎంపీడీవో కే వాణి డిప్యూటీ ఎంపీడీవో జె.యం రత్నకుమార్ పంచాయతీ కార్యదర్శి మండల రిసోర్స్ కోఆర్డినేటర్ ఎస్ ప్రభుదాస్ ఆరోగ్యశాఖ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సైనికులకు మద్దతుగా వర్షంలో తిరంగా యాత్ర






**– ఉత్సాహంగా నడిచిన ఎమ్మెల్యే రోషన్ కుమార్**
**– జాతీయ జెండాతో రక్షణ దళాలకు సెల్యూట్ చేసిన వందలాదిమంది ప్రజలు**

**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** భిమనదేశంలో గర్వించదగ్గ సైనిక దళాలు ఉండడం అభినందనీయమని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. సైనిక దళాలకు మద్దతు మొబైల్ టార్చ్ లైట్ల తో సంఘీభావం తెలిపిన కూటమి నాయకులు ప్రజలు. మాజీ సైనికులను సన్మానించిన శాసనసభ్యులు. సరిహద్దుల్లో దేశానికి రక్షణగా ఉంటూ కాపలా కాస్తున్న సైన్యానికి మద్దతుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో జంగారెడ్డిగూడెం పట్టణంలో కూటమి నేతల ఆధ్వర్యంలో జాతీయజెండాలతో తిరంగా యాత్ర చేపట్టారు. పట్టణంలోని అశ్వారావుపేట,ఏలూరు, బుట్టాయిగూడెం మూడు రోడ్లు వైపు నుండి మసీదు సెంటర్ వరకు నిర్వహించిన తిరంగా ర్యాలీలో నియోజకవర్గ శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ తో పాటు అన్ని శాఖల అధికారులు కూటమి నేతలు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయం సందర్భంగాసైనికులకు మద్దతుగా తిరంగా యాత్ర నిర్వహించారు. దేశ ప్రయోజనాల కోసం ప్రధాని మోదీ సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నారని ప్రపంచంలోనే ఉగ్రవాదుల అంతమే మన సంకల్పం పహల్గాం పేరు వింటేనే భారతీయుల్లో కోపం ఉద్వేగం ఉబికి వస్తున్నాయని అటువంటిది భార్య ముందే భర్తను కొడుకు ముందే తండ్రిని చంపేశారని ఈ ఘటనతో మనందరిలో బాధ ఆవేదన ఆవేశం కట్టలు తెంచుకుంటున్నాయని పేర్కొన్నారు. ఆడబిడ్డల నుదుట తిలకం చెరిపి వేసిన ఒక్క ఉగ్రవాది భూమ్మీద ఉండడానికి వీలులేదని ఆపరేషన్ సింధూర్‌కు ప్రధాని మోడీ శ్రీకారం చుట్టారని దేశమంతా ప్రతీకారముతో రగిలిపోతున్న వేళ ఉగ్రవాదం పోరులో మన రక్షణ దళాలు చూపించిన ధైర్య సాహసాలకు సెల్యూట్ చేస్తున్న దేశమే గర్వించదగ్గ సైనిక దళాలు మనకిఉండడం అభినందనీయం అని ఎమ్మెల్యే రోషన్ కుమార్ అన్నారు. ఈకార్యక్రమంలో సంఘీభావం తో ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సైనిక రక్షణ దళాలకు మద్దతును తెలియజేశారు. ఈకార్యక్రమంలో మాజీశాసనసభ్యులుఘంటా మురళీకృష్ణ, బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు విక్రమ్ కిషోర్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామ్ చంద్ర శేషు, పట్టణ అధ్యక్షుడు రావూరి కృష్ణ సెక్రటరీ తూటి కుంటలరాముతోపాటు కూటమి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## దళిత చిన్నారులంతా విద్యా మార్గం వైపు పయనించాలి

**– రాష్ట్ర చర్మకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పొలిమేర హరికృష్ణ**



**పెదవేగి,మేజర్ న్యూస్ :** పోలేరు, కూలి పనులకు దూరంగా దళిత చిన్నారులంతా విద్య మార్గం వైపు పరుగులు తీయాలని, తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలు పెంపు సాధన సమితి జాతీయ కన్వీనర్ ,రాష్ట్ర చర్మకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ పొలిమేర హరికృష్ణ పిలుపునిచ్చారు. పెదవేగి మండలం కొప్పుల వారి గూడెం దళితవాడలో విద్యా ఆవశ్యకత పై గ్రామ– బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ రాజ్యాంగపరంగా సంక్రమించే విద్య, వైద్య, ఉద్యోగాల్లో రాణించాలంటే ప్రభుత్వం అందించే విద్యా సౌకర్యాలను అందిపుచ్చుకొని దళిత చిన్నారులంతా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ఈ గ్రామ – బాటలో 14 ఏళ్ల క్రితం ఎలిమెంటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో హరికృష్ణ చే జాయిన్ చేయబడి నేడు బీటెక్ చదువుతున్న విద్యార్థి యు.కుమార్ రాజా పాల్గొని అభినందించారు. ఈ గ్రామ బాటలో రాష్ట్ర ఎంఆర్పిఎస్ నాయకులు ఉప్పులూరి రామరాజు, ఎర్ర రాంబాబు,యు. దేవదానం తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి నాటిక పోటీలు ప్రారంభం





**ఏలూరు, మేజర్‌న్యూస్ :** అంబికా సంస్థల వ్యవస్థాపకులు ఆలపాటి రామచంద్రరావు శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని అంబికా సంస్థలు, హిందూ యువజన సంఘం (వై. ఏం. హెచ్. ఏ), హేలాపురి కళా పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 17,18,19,20 తేదీలలో నాలుగు రోజుల పాటు జరిగే జాతీయ స్థాయి నాటిక పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మాజీ శాసనసభ్యులు అంబికా కృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభసభకు ముఖ్య అతిధులుగా శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణ, జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్,గౌరవ అతిథులు ఏలూరు మార్కెట్ యార్డు చైర్మన్ మామిళ్లపల్లి పార్థ సారధి, ఎస్.ఎమ్.ఆర్.పెదబాబు,హిందూ యువజన సంఘం మనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు యర్రాసోమలింగేశ్వరరావు,సెక్రటరీ కళారత్న కె.వి.సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ కమిటీ అధ్యక్షులు ఇరదల ముద్దుకృష్ణ,సెక్రటరీ మజ్జి కాంతారావు తదితరులు పాల్గొన్నారు. అతిథులు మాట్లాడుతూ ఏలూరు నగర కీర్తిని ప్రపంచ వ్యాప్తం చేసిన ఆలపాటి రామచంద్రరావు, వారి కుమారులు అంబికా కృష్ణ,ప్రసాద్,రాజా వివిధ రంగాలలో చేసిన,చేస్తున్న కృషి ఎనలేనిదని కొనియాడారు.

మొదటి రోజు మొదటి ప్రదర్శనగా శ్రీ కృష్ణ తెలుగు థియేటర్ ఆర్ట్స్,విజయవాడ వారి "అనస్వరం",రెండవ ప్రదర్శనగా అరవింద ఆర్ట్స్,తాడేపల్లి వారి కుంచనపల్లి వారి "విడాకులు కావాలి" నాటికలు ప్రదర్శించారు. హేలాపురి కళాపరిషత్ నిర్వాహకులు సంకు సురేష్, పెదపాటి రామకృష్ణ,మహమ్మద్ ఖాజా వలి,తదితరులు నాటిక ప్రదర్శనలు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వేణు గోపాల్ లూనాని,వేమా కోటేశ్వరరావు, ఆర్.ఎన్.ఆర్.,ఎల్. వెంకటేశ్వరరావు ,కె.బి.రావు,కానాల రమేష్,జి.శ్రీనివాసరావు,డాక్టర్ జి.లలితాశర్మ,డాక్టర్ లంకా వెంకటేశ్వర్లు, మారం హనుమంతరావు,కానాల మురళీకృష్ణ, అంబికా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నకిలీ కార్మిక శాఖ అధికారులు ఆగడాలను అరికట్టాలి

**సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి హేమ శంకర్**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ)ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ విలేకరుల సమావేశం ఆర్.ఆర్.పేట స్ఫూర్తి భవన్ నందు నిర్వహించారు. ఈ సమావేశంలో హేమ శంకర్ మాట్లాడుతూ ఏలూరు నగరంలోని చిన్న,చిన్న వ్యాపారులు,స్వయం ఉపాధి పొందుతున్న వారిపై కార్మిక శాఖ అధికారులము అంటూ లేబర్ లైసెన్సులు రెన్యువల్ చేయించుకోవాలని, లేబర్ సర్టిఫికెట్లు, ట్రేడ్ లైసెన్సులు, టెక్నికల్ సర్టిఫికెట్లు తీసుకోవాలని ఫోన్లు చేసి నకిలీ కార్మిక శాఖ అధికారులు చిన్న,చిన్న వ్యాపారులపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ నెల 15వ తేదీ రాత్రి 8 గంటలకు నకిలీ లేబర్ ఇన్స్పెక్టర్ రాణా చౌదరి స్వయంగా తనకే ఫోన్ చేసిన కార్మిక శాఖ మంజూరు చేసే లేబర్ లైసెన్సులను తక్షణమే రెన్యువల్ చేయాలని లేకపోతే షోకాజ్ నోటీసులు ఇచ్చి మీ వ్యాపారాలను మూయించేస్తామని బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. 16వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు కార్మిక శాఖ కార్యాలయానికి వెళ్లి జిల్లా కార్మిఖ శాఖ అధికారి అందుబాటులో లేకపోవడంతో అక్కడ ఉన్న అధికారులతో తనకు వచ్చిన బెదిరింపు ఫోన్ కాల్ గురించి చెప్పగా,వారు తమకు ఏదైనా సమాచారం కావాల్సి వస్తే ఫోన్‌లో కాకుండా తమ కార్యాలయానికి పిలిపించి తెలుసుకుంటామని చెప్పి, ఇటువంటి నకిలీ ఫోన్ కాల్స్ నకిలీ అధికారుల నుండి వచ్చే మెసేజ్ లకు స్పందించవద్దని ఉచిత సలహా ఇచ్చి మీకు ఎటువంటి సమాచారం వచ్చినా తమకు తెలియజేయమని చెప్పి చేతులు దులుపుకునే పద్ధతిలో వ్యవహరించారని విమర్శించారు. ఈ సమావేశంలో సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యవర్గ సభ్యులు మావూరి విజయ,బళ్ళ కనకదుర్గారావు, మహిళా సమాఖ్య నగర ఉపాధ్యక్షురాలు గొర్రె స్వాతి, ఆటో నగర్ అధ్యక్షులు అరుణతార నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రుస్తుం బాధలో మొక్కలు నాటిన ఆర్డీఓ దాసిరాజు





**నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** మండలంలోని రుస్తుం బాధ పంచాయతీలో శనివారం ఆర్డీవో దాసిరాజు మొక్కలు నాటారు. స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ పరిసర ప్రాంతంలో శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు గ్రామ సర్పంచ్ బందెల భారతి అధ్యక్షత వహించారు. ఈ సభలో ఆర్డీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పిలుపుమేరకు ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని అన్ని చోట్ల నిర్వహించాలని, పరిశుభ్రత వల్ల అనేక రకాల అంటూ వ్యాధులకు దూరంగా ఉండవచ్చును అన్నారు. ప్రతివారు వ్యక్తిగత పరిశుభ్రత తోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం చలివేంద్రాన్ని ఆర్డీవో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఐవివి సత్యనారాయణ, ఎంపీడీవో రామకృష్ణంరాజు,బందెల రవీంద్ర, వట్టిప్రోలు సతీష్, డొల్ల జగన్,యడ్లపల్లి కాశీ అన్నపూర్ణ,గాది రవి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ద్వారకాతిరుమలలో కుండపోత వర్షం

**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఒకవైపు ఎండలు మరోవైపు వర్షాలు కారణంగా ప్రజలు దేవుని ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో పొద్దుటి నుండి ఎండ తీవ్రతతో చిన్న వెంకన్న ఆలయానికి వచ్చిన భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడటంతో సెద తీరారు. తీవ్ర గాలి రావడంతో మామిడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. చెట్లు నేలకరిగాయి.